PRGI No: TGBIL/25/A0946

# విశాలజ్యోతి

సమగ్ర తెలుగు దినపత్రిక

DK MEDIA
approved by Govt of INDIA, TELANGANA
OUR SERVICES
* NEWS PAPER * NEWS CHANNEL * DK GRAPHICS
* DK ADS & PROMOTIONS * DK PRINTERS * DK PUBLICATIONS
WE'RE HIRING REPORTERS
for more details 9440711117, www.vishalajyothi.com

వరంగల్ సంపుటి : 02 సంచిక : 20 మంగళవారం, ఆగస్టు 18 2026, పేజీలు - 4 వెల : 5 రూ/-

### పంద్రాగస్టు వేళ భారీ ఐఎస్ఐ

## నెట్‌వర్క్‌ను తుడిచిపెట్టాం




**న్యూ ఢిల్లీ :** ఉగ్రవాదంపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా కీలక ప్రకటన చేశారు. టెర్రరిజం పట్ల భారత్ 'జీరో టాలరెన్స్' విధానాన్ని పాటిస్తూ 14 రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాలలో సమన్వయంతో నిర్వహించిన ఆపరేషన్లలో దేశ భద్రతా సంస్థలు స్వాతంత్ర్య దినోత్సవానికి ముందే ఐఎస్ఐ మద్దతు గల, పాక్ కేంద్రంగా పనిచేస్తున్న ఉగ్ర సంస్థ షహజాద్ భట్టి నెట్‌వర్క్‌ను నాశనం చేసినట్లు వెల్లడించారు. షహజాద్ భట్టి నెట్‌వర్క్‌కు చెందిన 200 మందికి పైగా ఆపరేటివ్‌లను అరెస్టు చేశామని పేర్కొన్నారు. తద్వారా విధ్వంసకర దాడుల ప్రణాళికలను భగ్నం చేశామని స్పష్టం చేశారు. ఈ మేరకు ఎక్స్‌లో అమిత్ షా పోస్ట్ పెట్టారు."దేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవానికి ముందు మోదీ సర్కార్ 200 మందికి పైగా షహజాద్ భట్టి నెట్‌వర్క్ ఆపరేటివ్‌లను అరెస్టు చేసింది. ఈ క్రమంలో ఐఎస్ఐ మద్దతుగల ఉగ్ర సంస్థ షహజాద్ భట్టి నెట్‌వర్క్‌ను నాశనం చేసింది. విధ్వంసక దాడులకు షహజాద్ భట్టి నెట్‌వర్క్ వేసిన ప్రణాళికలను భగ్నం చేసింది. ఉగ్రవాదం పట్ల భారత్‌కు ఉన్న జీరో టాలరెన్స్‌కు ఇదొక అద్భుతమైన ఉదాహరణగా నిలుస్తుంది. భారత భద్రతా దళాలు 14 రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాలలో సమన్వయంతో కూడిన ఆపరేషన్లను ప్రారంభించి షహజాద్ భట్టి నెట్‌వర్క్‌ను చిన్నాభిన్నం చేశాయి. ఈ సంస్థ నుంచి ఐఈడీలు, పాక్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ గుర్తులున్న గ్రెనేడ్లు, పిస్టల్స్, తూటాలు, గూఢ చర్యానికి ఉపయోగించే సీసీటీవీ కెమెరాలతో సహా భారీ మొత్తంలో సామగ్రిని స్వాధీనం చేసుకున్నాయి. షహజాద్ భట్టి నెట్‌వర్క్ అనేక ఉగ్రవాద కార్యకలాపాలలో పాలుపంచుకుంది" అని అమిత్ షా పేర్కొన్నారు.

# పేదల ఆరోగ్యం.. మా బాధ్యత

### 2027 డిసెంబర్ లోపు ఉస్మానియా, మిగిలిన టిమ్స్ ఆస్పత్రులు పూర్తి చేస్తాం


**హైదరాబాద్ :** కార్పొరేట్ ఆస్పత్రులకు ధీటుగా ఉస్మానియా, టిమ్స్ వరంగల్ ఆస్పత్రులను తీర్చిదిద్ది పేదలకు వైద్యసేవలు అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజాపాలన వచ్చాక విద్య, వైద్యాన్ని ప్రాధాన్యతగా తీసుకున్నామని సీఎం తెలిపారు. విద్యలో అనేక నూతన విధానాలను తీసుకొచ్చామని వివరించారు. పేదల వైద్యాన్ని తమ బాధ్యతగా భావిస్తున్నామని స్పష్టం చేశారు. విద్య, వైద్యంపై చేసే వ్యయాన్ని పెట్టుబడిగా భావిస్తున్నామన్నారు. ప్రపంచంలోనే ఎక్కువ ఉపాధి అవకాశాలు మన విద్యార్థులకు వచ్చేలా చర్యలు చేపట్టామన్నారు. సనత్?నగర్?లోని మర్రి చెన్నారెడ్డి టిమ్స్ ఆస్పత్రిని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. 2027 డిసెంబర్?లోపు ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణం : ప్రైవేటు వైద్యం ఈ రోజుల్లో అత్యంత ఖరీదు వ్యవహారంగా మారిందని రేవంత్ రెడ్డి అన్నారు. తమ పాలనలో ఆరోగ్యశ్రీ కింద రూ.2,700 కోట్లు చెల్లించామని చెప్పారు. సీఎంఆర్ఎఫ్? కింద రూ.2,526 కోట్లు ఖర్చు పెట్టామన్న ఆయన, పేదల వైద్యం కోసం ఈ స్థాయిలో ఏ ప్రభుత్వం ఖర్చు చేయలేదన్నారు. తాము అధికారంలోకి వచ్చాక వైద్యశాఖపై రూ.21 వేల కోట్లు ఖర్చుపెట్టామన్నారు. ఉస్మానియా ఆస్పత్రి కూలిపోయేలా ఉందని, పదేళ్లు అధికారంలో ఉన్న వారికి ఉస్మానియా ఆస్పత్రి కడదామనే ఆలోచన రాలేదన్నారు. బీఆర్ఎస్




ప్రభుత్వం టిమ్స్? ఆస్పత్రులకు టెంకాయ కొట్టిందని, నిర్మాణాన్ని మాత్రం మర్చిపోయిందని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. టిమ్స్? ఆస్పత్రులు పూర్తయితే పేదల వైద్యానికి 10 వేల పడకలు అందుబాటులోకి వస్తాయన్నారు. 2027 డిసెంబర్? 9లోపు ఉస్మానియా, మిగిలిన టిమ్స్? ఆస్పత్రులు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. కార్పొరేట్ ఆస్పత్రులకు తీసిపోని విధంగా ప్రభుత్వ ఆస్పత్రులను నిర్వహిస్తామన్న రేవంత్ రెడ్డి, టిమ్స్?కు వచ్చే రోగులకు ఆహారం, ఇతర వసతులు కల్పిస్తున్నామన్నారు. రోగులతో పాటు వచ్చే బంధువులకు ఆహారం, వసతి సౌకర్యం కల్పిస్తామన్నారు.

### విద్యా ప్రమాణాలు పెంచితేనే

## అభివృద్ధి సాధ్యం



**అమరావతి, ఆగస్టు 17:** మెగా డీఎస్సీ నియామకాల అంశంపై ఏపీ శాసనసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రసంగించారు. మంచి విద్య, నైపుణ్యాలు అందిస్తే అత్యుత్తమ మానవ వనరులుగా విద్యార్థులు తయారవుతారని విశ్వసించామన్నా రు. ఐటీని ప్రోత్సహించటం ద్వారా టెక్నాలజీలో ప్రపంచంలోనే అత్యుత్తమ మానవవనరుల్ని తయారుచేశామని అన్నారు. విద్యారంగాన్ని తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ ప్రోత్సహించిందని తెలిపారు. రెసిడెన్షియల్ పాఠశాల ద్వారా నాడు ఎన్టీఆర్ సంస్కరణలు తెచ్చారని గుర్తుచేశారు. మహిళలకు ఉన్నత విద్యావకాశాలు కల్పించేందుకు మహిళా యూనివర్సిటీనీ ఏర్పాటు చేసింది ఎన్టీఆరే అని అన్నారు. తాను సీఎం అయిన తొలినాళ్లలోనూ పాఠశాలలు లేకపో వటంపై తక్షణ చర్యలు తీసుకున్నామని తెలిపారు.ప్రతి కిలోమీటరుకు ఓ ప్రాథమిక పాఠశాల, ప్రతి 3 కి.మీ ఒక అప్పర్ ప్రైమరీ, ప్రతి మండలానికి ఓ జూనియర్ కాలేజీ, ఇంజినీరింగ్ కాలేజీ, జిల్లాకు మెడికల్ కాలేజీని ఏర్పాటు చేశామని సీఎం అన్నారు. విద్యా ప్రమాణాలు పెంచితేనే అభివృద్ధి సాధ్యమవుతుందని వెల్లడించారు. ఒక్క టీచర్ పోస్ట్ కూడా ఇవ్వకుండా 2019–24 మధ్య సంస్కరణలు తెచ్చినట్లు గత పాలకులు డబ్బాలు కొట్టుకున్నారని మండిపడ్డారు. ఇప్పటి వరకూ 14 డీఎస్సీలు పెడితే, టీడీపీ హయాంలోనే 11 డీఎస్సీల ద్వారా ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టామన్నారు. ఇంత వరకూ అవినీతి జరి గిందని ఒక్కరు కూడా ఫిర్యాదు చేయలేదని అన్నారు.

### కల్యాణ లక్ష్మి విషయంలో


## చర్యలు తీసుకుంటామన్న పొన్నం



**హైదరాబాద్ :** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పేదింటి ఆడబిడ్డల ఆత్మగౌరవానికి, ఆర్థిక భరోసాకు అండగా నిలిచేందుకు ప్రవేశ పెట్టిన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను పూర్తిగా రద్దు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని.. కాంగ్రెస్ మోసపూరిత వైఖరిని ప్రజల ముందు ఉంచేందుకు, కుట్రల ను అడ్డుకునేందుకు సోమవారం రాష్ట్రవ్యాప్తంగా నియోజకవర్గ, మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ శ్రేణులకు బీఆర్ఎస్ వర్కింగ్‌ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుని చ్చారని తెలిసిందే. ఈ క్రమంలో కాంగ్రెస్ సర్కార్ దిగొచ్చింది. కల్యాణలక్ష్మి అంశంలో తప్పు అధికారులదా లేక న్యాయ విభాగానిదా అనే అంశంపై విచారణ చేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కల్యాణ లక్ష్మి విషయంలో నాలుగైదు సార్లు అవకాశం ఇచ్చినా కౌంటర్ ఫైల్ చేయకపోవడానికి గల కారణం న్యాయవాదుల తప్పా, అధికారుల తప్పా తర్వాత చర్యలు తీసుకుంటామన్నారు. హైకోర్టును సాకుగా చూపుతూ లక్షలాది నిరుపేద కుటుంబాలకు భరోసా కల్పించకుండా ఈ పథకాలను కాంగ్రెస్ సర్కార్ ఉద్దేశపూర్వకంగా ఎత్తివేస్తున్నదని బీఆర్ ఎస్ ఆగ్రహం వ్యక్తం చేస్తుందని తెలిసిందే.

### తెలంగాణ 'సర్' ముసాయిదా

## జాబితా విడుదల




**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర సవరణ ము సాయిదా ఓటరు జాబితా విడుదలైంది. ఎన్యు మరేషన్ తర్వాత రాష్ట్రంలో 78.03 శాతం ఓటర్లు ఉన్నారని సీఈవో సుదర్శన్ రెడ్డి తెలి పారు. ఎవరి ఓట్లయినా లేకపోయినట్లయితే ఫామ్ 6ఏ ద్వారా దరఖాస్తు చేసుకో వచ్చని చెప్పారు. 92 లక్షల మందికి నోటీసులు ఇస్తా మని సీఈవో సుదర్శన్ రెడ్డి అన్నారు. ఆన్‌మ్యా ప్డ్ జాబితాలో ఉన్నవారికి కూడా నోటీసులు జారీ చేస్తామని వివరించారు. నోటీసులు అందుకున్నవారు సమాధానం ఇచ్చేందుకు సెప్టెంబర్ 16వ తేదీ తుదిగడువుగా పేర్కొన్నా రు. 73 లక్షల మంది ఏఎస్‌డీ (అబ్సెంట్, షిఫ్టెడ్, డూప్లికేట్) లిస్ట్‌లో ఉన్నారని సుదర్శన్ రెడ్డి తెలిపారు. అంతకు ముందు.. ఓటరు ముసాయిదా జాబితా విడుదల నేపథ్యంలో పలు రాజకీయపార్టీల ప్రతినిధుల తో తెలంగాణ ఎన్నికల ప్రధానా ధికారి సుదర్శన్ రెడ్డి సమావేశం అయ్యారు. ఎన్నికల కమిషన్ కార్యాలయంలో సర్ ప్రక్రియలో తదుపరి కార్యచరణపై సీఈవో సుదర్శన్ రెడ్డి చర్చలు జరిపారు. ఈ సమావేశానికి కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ ఎంఐ ఎంతో పాటు ఇతర రాజకీయ పార్టీలకు సంబం ధించిన నాయకులు హాజరయ్యారు. చేపట్టాల్సిన తదుపరి కార్య చరణపై సుదర్శన్ రెడ్డి వారికి దిశానిర్దేశం చేశారు.

### 22ఏ భూముల అప్‌డేట్‌లో పొరపాటు జరిగింది

## సారీ చెప్పిన పొంగులేటి

(**హైదరాబాద్ :** అర్బన్ ల్యాండ్ సీలింగ్) లోని భూములను నిషేధిత జాబితా నుంచి త్వరలోనే తొలగిస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. గతంలో ప్రభుత్వం విక్రయించిన కొన్ని ఆస్తులు కూడా ప్రస్తుతం 22(ఖ) జాబితాలోనే చేరాయని తెలిపారు. న్యాయబద్ధంగా ఉన్న భూములకు నష్టం జరగకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. భూములకు సంబంధించి అన్నీ సక్రమంగా ఉంటే ఎవరూ ఆందోళన చెందవద్దని అన్నారు. 22ఏ జాబితాను అప్‌డేట్ చేయడంలో అధికారులు పొరపాటు చేశారన్న మంత్రి అధికారుల తరఫున క్షమాపణలు చెబుతున్నట్లు పేర్కొన్నారు. ఉన్నతాధికారుల కమిటీ పరిశీలన తర్వాత 22ఏ నుంచి భూములను తొలగిస్తామన్న పొంగులేటి సీఎస్ 7, 14 భూములను రిజిస్ట్రేషన్ చేయాలని అధికారులను ఆదేశించారు. 22ఏ భూములపై మేడ్చల్, హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి ఈ నాలుగు జిల్లాల నుంచి అప్లికేషన్లు వచ్చాయని తెలిపారు. ప్రైవేటు భూమిని 22ఏలో పెట్టారని 750 మంది అప్లికేషన్ పెట్టారన్న ఆయన 22ఏ భూములపై ఈ నాలుగు జిల్లాల అధికారులతో కలిసి చర్చించామన్నారు. ప్రైవేటు వ్యక్తుల ఆస్తికి ఆటంకం కలిగించాలనే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. 22ఏలో పెట్టిన భూములు గతంలో యూఎల్‌సీ జాబితాలో ఉన్నాయని చెప్పారు. నిషేధిత



జాబితా భూములకు సంబంధించి హైకోర్టులో 6 వేలకుపైగా కేసులు ఉన్నాయన్న ఆయన హైకోర్టుకు పాత కాపీని ఇచ్చారన్నారు. తాజా జాబితా ఇస్తే కేసులు కొట్టేస్తామని హైకోర్టు తెలిపిందని, యూఎల్‌సీ, జీవోల ద్వారా ఇచ్చిన భూములను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయ లేదన్నారు. ప్రైవేటు ఆస్తులను 22ఏ నిషేధిత జాబితా నుంచి తొ లగిస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి తెలిపారు. ప్రభుత్వ ఆస్తు లకు నష్టం వాటిల్లకుండా ప్రైవేటు భూములు క్లియర్ చేస్తామన్నారు. 22ఏ జాబితాను అప్‌డేట్ చేయడంలో పొరపాటు జరిగిందని ఒప్పుకున్నారు.

### రేవంత్ ఇల్లు కూడా నిషేధిత

## జాబితాలో ఉంది



**హైదరాబాద్ :** జాబితా నుంచి సీఎం ఇంటిని తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపణనిషేధిత ఆస్తుల జాబితాపై విచారణ జరిపి శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్‌సామాన్యుల పరిస్థితి ఏమిటన్న హరీశ్ రావుముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసం కూడా నిషేధిత ఆస్తుల జాబితాలో ఉందని, దానిని ఆ జాబితా నుంచి తొలగించేందుకు ప్రభుత్వం తెరవెనుక ప్రయత్నాలు చేస్తోందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు సంచలన ఆరోపణలు చేశారు. ఈ అంశంపై సమగ్ర విచారణ జరిపి, తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

### విద్యార్థులు, పరిశ్రమలను కలిపే జాబ్ పోర్టల్..

## దేశంలోనే తొలిసారి



**మెదక్, ఆగస్టు 17:** దేశంలోనే మొదటిసారిగా పరిశ్రమలను విద్యార్థులను జాబ్ పోర్టల్ కనెక్ట్ చేస్తుందని మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. జిల్లాలోని మనోహరా బాద్ మండలం ముప్పిరెడ్డిపల్లిలోని పారిశ్రామి క ప్రాంతంలో జాబ్ పోర్టల్‌ను మంత్రి ప్రారం భించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలో వెయ్యి పరిశ్రమలు ఉన్నాయని.. స్కిల్డ్ మ్యాన్ పవర్ అవసరం ఉందని అన్నారు. జిల్లా యంత్రాంగం, పరిశ్రమల యజమా నులు కలిసి చేస్తున్న మంచి ప్రయత్నం ఇది అని చెప్పుకొచ్చారు. ఈ ప్రాంతంలో, దేశంలో నిరుద్యోగం పెద్ద సమ స్యగా మారిందన్నారు. టామ్ కామ్ సంస్థ ద్వారా విదేశా ల్లో ఉపాధి అవకాశాలను కల్పిస్తు న్నామన్నారు. స్థానిక పరిశ్రమల కు కూడా ఉద్యో గులను, స్కిల్డ్ లేబర్‌ను అందించాల్సిన అవసరం ఉందని చెప్పారు. విద్యార్థులు కేవలం సాఫ్ట్‌వేర్ పైనే దృష్టి సారించకుండా... ఇంకా చాలా రంగాల్లో కూడా మంచి అవకాశాలు ఉన్నాయని అన్నారు. సింగరేణి ప్రాంతం మందమర్రిలో జర్మన్ నేర్పిస్తున్నామని. వారిలో బీ2 లెవల్ వచ్చిందన్నారు. వారి కోసం రూ.25 లక్షల జీతం ఎదురుచూస్తోందని తెలిపారు. వీసా ఖర్చులను కూడా సగం వరకూ ప్రభుత్వమే భరి స్తోందని తెలిపారు. విదేశాలకు వెళ్తే ఎన్నో కుటుంబాలు బాగుపడతాయని మంత్రి వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు.

PRGI No: TGBIL/25/A0946
విశాలజ్యోతి
సమగ్ర తెలుగు దినపత్రిక



# నీట్-పీజీ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

- పరీక్ష కేంద్రంలో పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాలి
- అభ్యర్థుల గుర్తింపు సీసీటీవీ విద్యుత్ సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలి
- భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్



**భద్రాద్రి కొత్తగూడెం(విశాల జ్యోతి):** జిల్లాలో ఈ నెల 30న నిర్వహించనున్న నీట్-పీజీ--2026 పరీక్షను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పరీక్ష నిర్వహణలో ఎలాంటి అవకతవకలకు సాంకేతిక అంతరాయాలకు తావులేకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. నీట్-పీజీ--2026 పరీక్ష ఈ నెల 30న ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు సుజాతనగర్‌లోని అబ్దుల్ కలాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నలాజికల్ సైన్సెస్‌లో నిర్వహించనున్నారు. జిల్లాలో ఇదే ఏకైక పరీక్షా కేంద్రం కాగా మొత్తం 100 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారు. పరీక్షా కేంద్రం వద్ద పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు, అభ్యర్థుల ఫ్రిస్కింగ్ అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా మాల్‌ప్రాక్టీస్ నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అభ్యర్థులు ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు ఆభరణాలు వాటర్ బాటిల్లు ఎటువంటి వస్తువులను పరీక్షా కేంద్రంలోనికి అనుమతించరాదని నిశితంగా పరిశీలించిన తర్వాతను మాత్రమే పరీక్షా కేంద్రంలోనికి అనుమతించాలని ఆదేశించారు. పరీక్షా సమయంలో నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండేలా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలి. పరీక్ష సమయాల్లో విద్యుత్ సరఫరాను నిరంతరం పర్యవేక్షించేందుకు ప్రత్యేక అధికారిని అందుబాటులో ఉంచాలని సూచించారు. పరీక్షా కేంద్రంలో ఇంటర్నెట్, సీసీటీవీ కెమెరాలు తదితర సాంకేతిక సదుపాయాలు సక్రమంగా పనిచేసేలా ముందస్తుగా తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. సుజాతనగర్ తహసీల్దార్ పరీక్షా కేంద్రాన్ని ముందుగానే సందర్శించి ఫర్నిచర్ తాగునీరు మరుగుదొడ్లు తదితర మౌలిక వసతులను పరిశీలించి లోటుపాట్లు ఉంటే వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రం పరిసరాల్లో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు సెక్షన్ 163 అమలు చేయడంతో పాటు సమీపంలోని జిరాక్స్ కేంద్రాలను ఆ సమయంలో మూసివేయించాలి. పరీక్ష సమయంలో తరచూ తనిఖీలు నిర్వహించాలని సూచించారు. అభ్యర్థులకు అత్యవసర వైద్య సహాయం అందించేందుకు పరీక్షా కేంద్రంలో వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. ప్రథమ చికిత్స కిట్లు అవసరమైన మందులు ఓఆర్ఎస్ తదితరాలను సిద్ధంగా ఉంచాలని సూచించారు. పరీక్షా కేంద్రంలో ఎలాంటి మాల్‌ప్రాక్టీస్ అవకతవకలకు అవకాశం లేకుండా సిట్టింగ్ స్క్వాడ్ నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. సుజాతనగర్ తహసీల్దార్ వి.కృష్ణ ప్రసాద్‌ను డ్యూటీ మేజిస్ట్రేట్‌గా నియమించారు. కొత్తగూడెం ఆర్డీఓ పరీక్షా కేంద్రాన్ని పర్యవేక్షిస్తూ పరీక్ష సమయంలో తనిఖీలు నిర్వహించనున్నారు. పరీక్షా కేంద్రానికి చీఫ్ సూపరింటెండెంట్‌గా అబ్దుల్ కలాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నలాజికల్ సైన్సెస్ ప్రిన్సిపాల్ బి.శ్రీకాంత్, అబ్జర్వర్‌గా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారి హెచ్.వెంకటేశ్వరరావు విధులు నిర్వహించనున్నారు. పరీక్ష నిర్వహణకు సంబంధించి ప్రతి అధికారి తనకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని విధుల్లో నిర్లక్ష్యానికి తావులేకుండా చూడాలని కలెక్టర్ స్పష్టం చేశారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించినట్లయితే నిబంధనల ప్రకారం క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని తెలిపారు. నీట్-పీజీ పరీక్ష విజయవంతంగా నిర్వహించేందుకు పోలీస్ రెవెన్యూ విద్యుత్ వైద్య విద్య ఎన్ఐసీ తదితర శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, డిఆర్వో పద్మావతి, కొత్తగూడెం ఆర్డీవో మధు, జిల్లా వైద్య శాఖ అధికారి తుకారాం రాథోడ్, జిల్లా ఇంటర్మీడియట్ శాఖ అధికారి వెంకటేశ్వర్లు, సుజాతనగర్ తాసిల్దార్ కృష్ణ ప్రసాద్, అబ్దుల్ కలాం కళాశాల ప్రిన్సిపల్ శ్రీకాంత్, పోలీస్ శాఖ అధికారులు సంబంధితశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు దిశా కమిటీ సర్వసభ్య సమావేశం




**భద్రాద్రి కొత్తగూడెం(విశాల జ్యోతి):** ఐడీఓసీ కార్యాలయంలో మంగళవారం దిశా కమిటీ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ అంకిత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురామ రెడ్డి అధ్యక్షతన నిర్వహించనున్న ఈ సమావేశానికి దిశా కమిటీ కో-చైర్మన్, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, జడ్పీ చైర్మన్, శాసనమండలి సభ్యులు, శాసనసభ్యులు, దిశా కమిటీ సభ్యులు, వివిధ శాఖల అధికారులు తదితరులు హాజరుకానున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లాలో వివిధ శాఖల ఆధ్వర్యంలో అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్న పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. శాఖల వారీగా కార్యక్రమాల అమలు తీరు పురోగతి సమస్యలు తదితర అంశాలపై చర్చించనున్నట్లు తెలిపారు.
అన్ని శాఖల అధికారులు తమ శాఖకు సంబంధించిన సమగ్ర నివేదికలతో సమావేశానికి తప్పనిసరిగా హాజరు కావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు.

# గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా యెర్రా కామేష్



**భద్రాద్రి కొత్తగూడెం(విశాల జ్యోతి):** ప్రతీ ఏడాది కొత్తగూడెం పట్టణంలో అంగరంగ వైభవంగా నిర్వహించే గణపతి నవరాత్రి ఉత్సవ సమితి సమావేశం స్థానిక భజన మందిర్ రోడ్డులో ఉన్న విశ్వహిందూ పరిషత్ కార్యాలయం వివేకానంద హైస్కూల్ లో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో కొత్తగూడెం నగర అధ్యక్షులు వందనపు శ్రీధర్ అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సందర్భంగా కమిటీని ఎన్నుకున్నారు. గణేశ్ ఉత్సవ సమితి అధ్యక్షులుగా సీనియర్ న్యాయవాది యెర్రా కామేష్ ని, ప్రధాన కార్యదర్శిగా దారా రమేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా కామేష్ మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలు ఈ ఏడాది కూడా భక్తి శ్రద్ధలతో నిర్వహించడం జరుగుతుందని ఎక్కడ ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండుగగా చేస్తామని ప్రభుత్వ అధికారులు ప్రజలు సహకరించాలని కోరారు. కమిటీ గౌరవ అధ్యక్షులుగా మాజీ జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, కె.వి.రంగకిరణ్, కొదమసింహం పాండురంగ చార్యులు, పలివెల సాంబశివరావులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి శర్మ, జిల్లా కార్యాలయ ప్రముఖ భాస్కర్ రెడ్డి, విజయలక్ష్మి, వి.ఎచ్.పి కొత్తగూడెం నగర ఉపాధ్యక్షులు ఆగుల్ల యాకయ్య, కార్యదర్శి నాగుల రవికుమార్, బీజేపీ సీనియర్ నాయకులు గోమలాపురం సత్యనారాయణ, ఆగుల్ల సుజాత, మహేష్ తదితరులు పాల్గొన్నారు

# ప్రతి దరఖాస్తును నిర్ణీత గడువులోగా పరిష్కరించాలి

- ప్రజలకు చేరువగా ప్రజావాణి మండలాల్లోనూ నిర్వహణ
- భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్



**భద్రాద్రి కొత్తగూడెం(విశాల జ్యోతి):** ప్రతి దరఖాస్తును నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల వినతులు ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ అంకిత్ అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అతను కలెక్టర్ విద్యా చందన, డి ఆర్ వో పద్మావతితో కలసి స్వీకరించారు. భూ సంబంధిత వివాదాలు రెవెన్యూ అంశాలు సంక్షేమ పథకాల అమలు ఉపాధి, పెన్షన్లు గృహాలు మౌలిక వసతులు సామాజిక భద్రత తదితర సమస్యలను ప్రజలు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రజావాణి కార్యక్రమం ప్రభుత్వం కల్పించిన ముఖ్యమైన వేదిక అని అన్నారు. ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి వినతిని అత్యంత ప్రాధాన్యంతో పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా సంబంధిత శాఖల అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం జాప్యానికి ఎలాంటి అవకాశం ఉండకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సమస్య స్వభావాన్ని బట్టి సంబంధిత శాఖలకు వెంటనే పంపించాలని సూచించారు. తక్షణమే పరిష్కరించగల సమస్యలను ఆలస్యం చేయకుండా పరిష్కరించాలని క్లిష్టమైన సమస్యలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తూ బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. శాఖల మధ్య సమన్వయంతో ప్రజల సమస్యల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజావాణిలో స్వీకరించిన ప్రతి వినతిపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తూ పరిష్కార స్థితిని పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా ప్రతి శాఖ బాధ్యతాయుతంగా స్పందించి ప్రభుత్వ సేవలను అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో అందించాలని తెలిపారు.
జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని మండలాల్లో కూడా ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. మండల స్థాయిలోనే ప్రజలు తమ సమస్యలు వినతులను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందే అవకాశం ఉందన్నారు. ప్రజలు తమకు సమీపంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజలు తమ వినతులతో పాటు సమస్యకు సంబంధించిన అవసరమైన ఆధార పత్రాలను సమర్పిస్తే పరిష్కారం మరింత వేగంగా జరిగే అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజలకు పారదర్శకమైన జవాబుదారీతనంతో కూడిన పాలన అందించేందుకు ప్రతి అధికారి సమన్వయంతో పనిచేయాలని సూచించారు.
అనంతరం జిల్లా కలెక్టర్ అంకిత్ చేతుల మీదుగా తెలంగాణ ఓపెన్ స్కూల్స్ సొసైటీ వాల్‌పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధి కారులు సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం సాధన కమిటీ
## ఉపాధ్యక్షురాలుగా పొన్నెకంటి జయకుమారి



**భద్రాద్రి కొత్తగూడెం(విశాల జ్యోతి):** సమాచార హక్కు చట్టం సాధన కమిటీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులుగా పొన్నెకంటి జయకుమారిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ మేరకు హైదరాబాదులో సోమవారం సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ చైర్మన్ డాక్టర్ చంటి ముదిరాజ్ ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులు సూర స్రవంతి జయ కుమారికి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని జాతీయ చైర్మన్ డాక్టర్ చంటి ముదిరాజ్, రాష్ట్ర అధ్యక్షులు సూర స్రవంతిలు మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సమాచార హక్కు చట్టం సాధన కమిటీని బలోపేతం చేసి భవిష్యత్తులో రాష్ట్ర కమిషనర్లతో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడం జరుగుతుందని తద్వారా సమాచార హక్కు చట్టంపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించి కొందరికి ఉన్న అపోహలను అవగాహన సదస్సుల ద్వారా తొలగించాలని కమిటీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నెకంటి సంజీవరాజు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గృహ కల్పలో శిథిలావస్థలో ఉన్న ఇళ్ల పరిశీలన

- శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసించొద్దు.
- ప్రజలకు విజ్ఞప్తి చేసిన ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్‌నగర్, విశాలజ్యోతి:** మహబూబ్‌నగర్ నగరంలోని రాజీవ్ గృహ కల్పలో నివసిస్తున్న ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం అన్ని విధాలా చర్యలు తీసుకుంటుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు అన్నారు. నగరంలోని రాజీవ్ గృహ కల్పలోని ఇళ్లను ఆయన స్వయంగా పరిశీలించి, అక్కడి పరిస్థితులను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శిథిలావస్థకు చేరుకున్న ఇళ్లను పరిశీలించిన ఆయన ఇళ్ల పరిస్థితిపై అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే బలహీనంగా మారిన, శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో ప్రజలు నివసించడం ప్రమాదకరమని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇళ్ల పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో ఎట్టి పరిస్థితుల్లోనూ నివసించవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజల ప్రాణ, ఆస్తి భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం చేయరాదని, ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్న కుటుంబాలకు అవసరమైన సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాజీవ్ గృహ కల్పలో నివసిస్తున్న కుటుంబాల సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. అక్కడి ప్రజలకు మేలు జరిగేలా తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజల భద్రత, సంక్షేమం విషయంలో ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు తమ సమస్యలను ప్రభుత్వ విప్ దృష్టికి తీసుకెళ్లగా, వాటిని సావధానంగా విన్న ఆయన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే గారితో పాటు నగర మేయర్ శ్రీమతి గుమ్మాల మమత శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, ఎన్.పి. వెంకటేష్, సిరాజ్ ఖాద్రీ, సిజె బెనహర్, మైత్రి యాదయ్య వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, అధి కారులు, స్థానిక నాయకులు, ప్రజలు తదితరులుపాల్గొన్నారు

# సమస్యల పరిష్కారం జవాబుదారీతనం
# లక్ష్యంగా ప్రజావాణి




**తొర్రూరు, విశాలజ్యోతి:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా నేటి నుండి ప్రతి సోమవారం మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమైంది. తొర్రూరు డివిజన్ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండల వ్యాప్తంగా ప్రజల నుండి పలు సమస్యలపై అధికారులు అర్జీలను స్వీకరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ ఎంపీడీవో వెంకటేశ్వర్లు, తహశీల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్, మండల విద్యాశాఖ అధికారి మహంకాళి బుచ్చయ్య మెడికల్ ఆఫీసర్ జ్వలిత, మండల వ్యవసాయ అధికారి రాంనర్సయ్య, ఇతర శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.
మండల స్థాయిలో ప్రజల సమస్యలను వేగవంతంగా పరిష్కరించడానికి ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వెంకటేశ్వర్లు తెలిపారు. తొర్రూరు మండల మరియు మున్సిపల్ పరిధిలోని ప్రజలు తమ సమస్యలను మండల స్థాయిలోనే పరిష్కరించుకోవడానికి ప్రజావాణి చక్కని వేదికగా మారనుందని వారు ఆశా భావం వ్యక్తం చేశారు.

# మానవత్వం చాటుకున్న సదాశివ నగర్ పోలీసులు




**కామారెడ్డి జిల్లా, విశాలజ్యోతి:** కామారెడ్డి జిల్లా సదాశివనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సదాశివనగర్ గ్రామానికి చెందిన తన అనుమతి లేకుండా కుమారుడు బలవంతంగా 3,500 నగదు తీసుకుని వెళ్లిపోవడంతో, ఒక తల్లి పోలీసుల సహాయం కోసం 100 నంబర్‌కు కాల్ చేశారు. సమాచారం అందిన వెంటనే పిసి 2963, సిహెచ్ వినయ్ రెడ్డి, హెచ్ జి 530 స్వామి సంఘటనా స్థలానికి చేరుకుని, బాధితురాలి నుంచి కుమారుడి వివరాలు సేకరించారు. గాలింపు చేపట్టి సదాశివనగర్ బస్సు స్టాండ్ సమీపంలో అతన్ని గుర్తించారు. కేవలం 30 నిమిషాల్లోనే 3,500 నగదును స్వాధీనం చేసుకుని బాధితు రాలికి తిరిగి అప్పగించారు. కుమారుడిని తీవ్రంగా హెచ్చరించి, ఇకపై ఇలాంటి ఘటనలకు పాల్పడవద్దని సూచించి వదిలిపెట్టారు. ప్రజలకు భరోసా, బాధితులకు అండగా, వేగవంతమైన పోలీస్ సేవలకు మరో నిదర్శనం అని పలువురు కొనియాడారు.

## ఇంట్లో పూజించే శివలింగం
### ఏ పరిమాణంలో ఉండాలి

శివలింగం మూడు భాగాలుగా ఉంటుంది. మొదటిది పీఠం. అది సాక్షాత్తూ పార్వతీ దేవి స్వరూపం. రెండోది పీఠంపై ఉండే పానవట్టం. అది మహావిష్ణు స్వరూపం. మూడోది పైన ఉండే లింగం.
అది రుద్రరూపం. అంటే శివలింగంలో ఇటు అమ్మవారు, మహా విష్ణువు, పరమేశ్వరుడు ముగ్గురూ కొలువు దీరి ఉంటారు. మూడు శక్తుల సమ్మేళనం అయిన శివలింగాన్ని నిత్యం పూజించడం వల్ల ఎన్నో శుభాలు కలుగుతాయి.
అయితే మన బొటన వేలు కంటే చిన్నదైన శివలింగాన్ని పూజించడం శ్రేష్ఠం. సాలగ్రామ లింగాలు ఎంత చిన్నవి అయితే అంత మంచిది. నిత్య పూజ, ధూపదీప నైవేద్యాలు సక్రమంగా నెర వేర్చుతూ ఉండాలి.
నిత్యం అభిషే కం చేయా లి. సాధ్యంకాని రోజుల్లో శివలి ంగం మునిగే వరకు నీరుపోసి ఉంచాలి.

PRGI No: TGBIL/25/A0946
సమగ్ర తెలుగు దినపత్రిక

# బాధితుల సమస్యలను చిత్తశుద్ధితో పరిష్కరించాలి

- ఆధునిక సాంకేతిక వ్యవస్థలను సమర్ధవంతంగా వినియోగించుకోవాలి
- ఇల్లందు పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించిన ఎస్పీ రోహిత్ రాజు




**భద్రాద్రి కొత్తగూడెం(విశాల జ్యోతి):** పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితుల సమస్యలను చిత్తశుద్ధితో పరిష్కరించాలిఆధునిక సాంకేతిక వ్యవస్థలను సమర్ధవంతం గా వినియోగించాలని భద్రాద్రి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. ఇల్లందు పోలీస్ స్టేషన్‌ను సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించిన అనంతరం అధికారులు సిబ్బందితో స్టేషన్‌లోని వివిధ విభాగాల పనితీరును సమీక్షించి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులతో మర్యాదగా వ్యవహరిస్తూ వారి సమస్యలను బాధ్యతగా పరిష్కరించే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. స్టేషన్ పరిధిలో నమోదైన కేసుల వివరాలను అడిగి తెలుసుకొని పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్టికల్స్ వారీగా విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో మాట్లాడి వారి పనితీరు విధుల నిర్వహణ తీరును పరిశీలించారు. సీసీటీఎన్ఎస్ 2.0 వ్యవస్థను సమర్థవంతంగా వినియోగిస్తూ పోలీసు సేవలను మరింత వేగవంతంగా పారదర్శకంగా అందించాలని సూచించారు. సీఈఐఆర్ పోర్టల్ వినియోగంపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. అదేవిధంగా నాట్ గ్రిడ్, గాండీవ వంటి ఆధునిక సాంకేతిక వ్యవస్థలను సమర్ధవంతంగా వినియోగించుకోవాలని తెలిపారు. స్టేషన్ పరిధిలోని సస్పెక్ట్ షీట్లు, రౌడీ షీట్లను నిరంతరం సమీక్షిస్తూ సంబంధిత వ్యక్తుల కదలికలు కార్యకలాపాలపై నిఘా కొనసాగించాలని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపర ంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశిం చారు. సైబర్ నేరాల నియంత్రణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని ప్రజలు సైబర్ మోసాల బారిన పడకుండా పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. సైబర్ నేరాలకు సంబంధించిన ఫిర్యాదులపై వేగంగా స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో నిరంతరం సంచరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఫోన్ వచ్చిన వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని బాధితులకు అండగా నిలవాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకొని వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డీఎస్పీ వెంకన్న బాబు, సీఐ సురేష్, ఎస్సైలు ఉమా, సారం గపాణి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీరాగా విద్యార్థులకు గోల్డ్ మెడల్స్

**కొత్తగూడెం(విశాల జ్యోతి):** కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని మేదరబస్తిలో ఉన్న శ్రీ రాగా హై స్కూల్‌లో ఇటీవల టాటా ఏఐఏ సంస్థ కొత్తగూడెం బ్రాంచ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు సోమవారం విజేతలకు టాటా ఏఐఏ లోగోతో కూడిన గోల్డ్ మెడల్స్ సర్టిఫికెట్లను అందజేసి అభినందించారు. శ్రీ రాగా విద్యార్థులు విద్యతో పాటు వివిధ సృజనాత్మక పోటీల్లో ప్రతిభ కనబరుస్తూ పాఠశాలకు మంచి పేరు తీసుకురావడం పట్ల పాంశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. ఈ కార్యక్రమంలో శ్రీ రాగా స్కూల్ కరస్పాండెంట్ మల్లారపు వర ప్రసాద్, డైరెక్టర్ కవిత, టాటా ఏఐఏ బ్రాంచ్ మేనేజర్ జక్కుల సతీశ్ కుమార్, ఫైనాన్షియల్ సర్వీసెస్ సీఈవో తారా ప్రసాద్, సీనియర్ బిజినెస్ అసోసియేట్ దుర్గానాథ్, బిజినెస్ అసోసియేట్




నాగుమీరా, వరలక్ష్మితో పాటు పాఠశాల సిబ్బంది రాంబాబు, మహాలక్ష్మి, చరిత శ్రీ, స్వాతి,అఖిలవిద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నడక-యోగ ఏది మంచిది

మార్నింగ్ వాక్, యోగ.. రెండూ ఆరోగ్యానికి మేలు చేసేవే! అయితే, ఈ రెండిటి వల్ల కలిగే ప్రయోజనాలు, శరీరంపై చూపించే ప్రభావాలు మాత్రం వేర్వేరుగా ఉంటాయి. కాబట్టి, మీ శరీర అవసరాలు, ఆరోగ్యం, ఆశయాలను బట్టి ఏది ఎంచుకోవాలో నిర్ణయించుకోవచ్చు.మార్నింగ్ వాక్: ఇది అద్భుతమైన కార్డియో వ్యాయామం. శరీరాన్ని చురుగ్గా ఉంచడానికి.. నడక అనేది చాలా తేలికైన, ప్రభావవంతమైన మార్గం కూడా. మార్నింగ్ వాక్ వల్ల రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. కొలెస్ట్రాల్ తగ్గుతుంది. కేలరీలు వేగంగా కరిగిపోతాయి. కాబట్టి, బరువు తగ్గాలనుకునే వారికి వాకింగ్ బాగా ఉపయోగపడుతుంది. అంతేకాదు, ఊపిరితిత్తుల సామర్థ్యం పెరిగి, రోజంతా ఉత్సాహ ంగా ఉండటానికి సహాయపడుతుంది. టైప్–2 మధుమేహం ఉన్నవారు మార్నింగ్ వాక్ చేస్తే.. ఇన్సులిన్ నిరోధకత పెరుగుతుంది. ఉదయాన్నే స్వచ్ఛమైన గాలి పీల్చడం వల్ల ఒత్తిడి, ఆందోళన తగ్గి మూడ్ మెరుగు పడుతుంది.యోగ: యోగాభ్యాసం అంటే.. ఒక వ్యాయామం మాత్రమే కాదు. అది శరీరం, మనసు, శ్వాసల కలయిక. యోగాసనాల వల్ల కండరాలు, నరాలు సాగి.. శరీరం సరళంగా, చురుగ్గా



తయారవుతుంది. జీవనశైలి లోపాల వల్ల వచ్చే నడుము నొప్పి, మెడ నొప్పి, కీళ్ల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ప్రాణాయామం, ధ్యానం వల్ల ఒత్తిడి, ఆందోళన పూర్తిగా తగ్గి, ఏకాగ్రత, నిద్ర లేమి సమస్యలు దూరమవుతాయి. వివిధ ఆసనాలు వేయడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. హార్మోన్ల సమతుల్యత సాధ్యమవుతుంది. నిటారుగా కూర్చోవడం, నిలబడటంలో శరీర ఆకృతి మెరుగు పడుతుంది.ఎవరికి ఏది మంచిది?

బరువు తగ్గడం, గుండె ఆరోగ్యం, రక్తపోటు–షుగర్ నియంత్రణలో ఉంచుకోవడం మీ ప్రధాన లక్ష్యమైతే.. మార్నింగ్ వాక్ ఎంచుకోవడం మంచిది. ఇక ఒత్తిడి, శారీరక నొప్పుల నుంచి ఉపశమనం, ఫ్లెక్సిబిలిటీ, ప్రశాంతత కావాలనుకుంటే.. యోగాను ఆశ్రయించాలి. వీలైతే.. వారంలో మూడు నాలుగు రోజులు మార్నింగ్ వాక్, మిగతా రోజులు యోగా చేయడం అలవాటు చేసుకోవాలి. ఇంకా మెరుగైన ఫలితాలు కావాలనుకుంటే.. ఉదయం 15–20 నిమిషాలు వాకింగ్ చేసి, మరో 15 నిమిషాలు తేలికపాటి యోగాసనాలు వేస్తే సరిపోతుంది.

# కనుబొమలు ఎందుకు కొట్టుకుంటాయి




పిల్లల్లో అప్పుడప్పుడూ కనుబొమలు, కనురెప్ప, మూతి కొట్టుకుంటూ ఉంటాయి. అలాగే మెడ కదలడం, కూర్చున్నప్పుడు శరీరంలో వణుకు వస్తాయి. ఇది అలవాటేమోనని పెద్దవాళ్లు మందలిస్తారు. ఆ కదలికలను పిల్లలు ఆపలేరు. అవి నియంత్రణ లేకుండా, అకస్మాత్తుగా, వేగంగా వస్తాయి. సందర్భం, కారణం ఉండదు. ఇలా మళ్లీ మళ్లీ జరుగుతుంటే ఈ కదలికలను 'టిక్స్' అంటారు. ఒకచోట కదలిక వస్తే 'సింపుల్ టిక్స్' అంటారు. రెండు నుంచి మూడు రకాల మూవ్‌మెంట్స్ (ఒకసారి చేయి కదిలిన తర్వాత మెడ కదిలి, ఆ తర్వాత ఫేస్‌లో కదలిక) ఒకదాని తర్వాత మరొకటి ఉంటే దానిని 'కాంప్లెక్స్ టిక్స్' అంటారు. కొంతమందిలో మాటలో కూడా ఈ సమస్య ఉండొచ్చు. దీనిని 'ఫోనిక్ టిక్స్' అంటారు.

టిక్స్‌ని నిర్ధారించడానికి ప్రత్యేకమైన పరీక్ష లేదు. డాక్టర్ సాధారణ పరిశీలనతో గుర్తించగలరు. కదలికలు వచ్చినప్పుడు 'ఆపుకోగలుగుతున్నావా' అని పిల్లల్ని అడిగితే 'ఆపుకోగలను. కానీ, అది చేస్తేనే మెంటల్‌గా మంచి ఫీల్ ఉంటుంది' అని చెబితే అది టిక్సేనని నిర్ధారించుకోవచ్చు. టిక్స్ సమస్య ఉన్న పిల్లల్లో ఎక్కువమందిలో ఏడీహెచ్, బిహేవియరల్ సమస్యలు ఉంటాయి. బ్రెయిన్‌లో జరిగే సాధారణ చర్యలు సరిగా జరగనప్పుడు, బ్రెయిన్ నుంచి ఫిల్టర్ అయి బయటికి రావాల్సినవి పూర్తిగా బయటికి రాలేకపోతే టిక్స్ వస్తాయి. తల్లిదండ్రులకు ఉంటే పిల్లలకు కూడా రావొచ్చు. వీటికి జన్యుకారణం. మిగతావారిలో బాడీలో స్ట్రెస్ (ఇన్‌ఫెక్షన్ వల్ల), నిద్రలేమి ఉన్నప్పుడే ఈ సమస్యలు ఎక్కువగా బయటపడతాయి.

నరాల సమస్య, ఇతర జబ్బుల వల్ల టిక్స్ రావొచ్చు. అసలు సమస్యను తెలుసుకోవడానికి రక్త పరీక్ష, ఎంఆర్ఐ స్కాన్ చేస్తారు. టిక్స్ సమస్య దానికదే తగ్గుతుంది. మళ్లీ తీవ్రమవుతుంది. టిక్స్ వల్ల నొప్పి, అసౌకర్యం, శబ్దాలు ఉంటే బిహేవియరల్ థెరపీ ద్వారా వాటిని నియంత్రించుకునేలా శిక్షణ ఇవ్వాలి. కొందరికి మందులు ఇవ్వాలి. ఏడీహెచ్‌డీ (హైపర్ యాక్టివిటీ), ఓసీడీ సమస్యలు ఉంటే వాటికి మందులు ఇస్తే టిక్స్ కూడా తగ్గుతాయి. కొందరిలో ఏడీహెచ్‌డీకి ఇచ్చే మందుల వల్ల కూడా సైడ్ ఎఫెక్ట్స్‌గా టిక్స్ వస్తాయి. ఇది సాధారణ సమస్యే. ప్రతి అయిదుగురిలో ఒకరికి ఈ ఇబ్బంది ఉంటుంది. ఆరు, ఏడు సంవత్సరాల వయసులో ఈ సమస్య ప్రారంభమవుతుంది. పది నుంచి పన్నెండేళ్ల మధ్య తీవ్రంగా ఉంటుంది. పద్దెనిమిదేళ్లకు పోతుంది. బిహేవియరల్ ప్రాబ్లమ్ ఉన్నవాళ్లలో ఇంకా ఎక్కువకాలం ఉంటుంది. ఇది ఆరోగ్యపరంగా తీవ్రమైన నష్టం కలిగించే సమస్య కాదని తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండాలి.

# నెలనెలా మహిళల్లో వచ్చే హార్మోన్ల మార్పుల సమస్యలకు

## పరిష్కారం ఏమిటి నిపుణులు ఏం చెబుతున్నారు



ప్రతి నెలా పీరియడ్స్ సమయంలో చాలా మంది మహిళలు కడుపు నొప్పి, అలసట, ఉబ్బరం, మూడ్ స్వింగ్స్, తీపి పదార్థాలపై కోరిక వంటి సమస్యలను ఎదుర్కొంటుంటారు. హార్మోన్లలో మార్పులు, రక్తస్రావం, కండరాల సంకోచాల కారణంగా ఈ సమయంలో శరీరానికి ఐరన్, మెగ్నీషియం వంటి కొన్ని పోషకాలు మరింత అవసరం అవుతాయి. అయితే రోజువారీ ఆహారంలో పాటించే కొన్ని అలవాట్లు ఈ అసౌకర్యాలను మరింత పెంచే అవకాశం ఉందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. పీరియడ్స్ సమయంలో తీవ్రమైన కడుపు నొప్పి, అలసట ఉన్నప్పుడు చాలామంది టీ లేదా కాఫీపై ఆధారపడుతుంటారు. కెఫీన్‌ను అధికంగా తీసుకోవడం వల్ల క్రాంప్స్, అలసట మరింత ఎక్కువయ్యే అవకాశం ఉంటుంది. కెఫీన్‌లో ఉండే టానిన్లు ఐరన్ శోషణకు ఆటంకం కలిగిస్తాయి. రక్తనాళాల సంకోచానికి కూడా కారణమయ్యే అవకాశం ఉంటుంది. దీనికి బదులుగా వెచ్చని వాము నీటిని తీసుకోవడం ఒక ప్రత్యామ్నాయంగా చెబుతున్నారు.

**చిన్న మొత్తంలో తినాలి..**

పీరియడ్స్ సమయంలో హార్మోన్ల స్థాయిలు తగ్గడం వల్ల మూడ్‌ను ప్రభావితం చేసే మెదడులోని రసాయనాల్లో మార్పులు వస్తాయి. ఈ సమయంలో కార్బోహైడ్రేట్లను పూర్తిగా మానేయడం వల్ల మూడ్ స్వింగ్స్, శక్తి తగ్గడం మరింత ఎక్కువయ్యే అవకాశం ఉంటుంది. అందువల్ల వేడిగా, తేలికగా తీసుకునే బజ్రా ఖిచ్డీ లేదా రాజ్‌గిరా వంటి ఆహారాలను చిన్న మొత్తంలో తీసుకోవచ్చు. పీరియడ్స్ సమయంలో తీపి పదార్థాలపై తీవ్రమైన కోరిక కలగడం కూడా సాధారణమే. ఇలాంటి సమయంలో ప్రాసెస్ చేసిన చాక్లెట్లను ఎక్కువగా తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు ఒక్కసారిగా పెరిగి, మొటిమల సమస్య మరింత ఎక్కువయ్యే అవకాశం ఉంటుంది. చాక్లెట్లకు బదులుగా వేయించిన శనగలు లేదా నల్ల నువ్వులను బెల్లంతో కలిపి తీసుకోవచ్చు. అలాగే నువ్వుల బెల్లం లడ్డూలను కూడా ప్రత్యామ్నాయంగా చెప్పవచ్చు.

**సులభంగా జీర్ణం అవ్వాలి..**

పీరియడ్స్ సమయంలో జీర్ణక్రియపై కూడా దృష్టి పెట్టాలి. ఈ సమయంలో శరీరానికి వేడి, సులభంగా జీర్ణమయ్యే ఆహారం అవసరమవుతుంది. పచ్చి లేదా చల్లని ఆహారాలను జీర్ణం చేసుకోవడానికి శరీరానికి ఎక్కువ శ్రమ అవసరమవుతుంది. దీంతో కొందరిలో కడుపు అసౌకర్యం లేదా క్రాంప్స్ మరింత ఇబ్బంది పెడుతుంది. అందువల్ల చల్లని సలాడ్లకు బదులుగా వేడి మసూర్ దాల్ వంటి సులభంగా జీర్ణమయ్యే ఆహారాన్ని తీసుకోవాలి. పీరియడ్స్ సమయంలో విపరీతమైన అలసట, నీరసం అనిపించినప్పుడు దాన్ని సాధారణంగానే తీసుకోకూడదు. రక్తస్రావం కారణంగా శరీరంలోని ఐరన్ నిల్వలు తగ్గే అవకాశం ఉంటుంది. ఐరన్ అవసరాలను తీర్చుకోవడంలో సహాయపడేందుకు నిమ్మరసంతో కలిపిన నీటిలో నానబెట్టిన ఒక టేబుల్‌స్పూన్ హలీమ్ విత్తనాలను తీసుకోవాలి. పీరియడ్స్ సమయంలో ఆహారపు అలవాట్లు కూడా శారీరక అసౌకర్యంపై ప్రభావం చూపిస్తాయి.

అధికంగా టీ, కాఫీ తీసు కోవడం, కార్బొహైడ్రేట్లను పూర్తిగా మానే యడం, ప్రాసెస్ చేసిన చాక్లెట్లను ఎక్కువగా తినడం వంటి అలవాట్లకు బదులుగా వెచ్చని, సులభంగా జీర్ణమయ్యే, పోషకాలు కలిగిన ఆహారాలను ఎంచుకోవడం ద్వారా ఈ సమయంలో శరీరానికి అవసరమైన పోషకాల ను అందించవచ్చు.

# బయటికి చూస్తే ఆరోగ్యంగానే ఉన్నా

## ఈ పోషకాల లోపాలు చాలా మందిలో ఉంటాయి



బయటికి చూస్తే ఆరోగ్యంగా, చురుగ్గా కనిపిస్తున్నప్పటికీ శరీరంలో కొన్ని ముఖ్యమైన పోషకాలు లోపించి ఉండే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా విటమిన్ డి, ఐరన్, విటమిన్ బి12 లోపాలు ప్రారంభ దశలో స్పష్టమైన లక్షణాలను చూపించవు. రోజువారీ పనులు చేసుకుంటూ, వ్యాయామం చేస్తూ, సాధారణ జీవనశైలిని కొనసాగిస్తున్న వ్యక్తుల్లో కూడా ఈ లోపాలు కనిపిస్తాయి. అందుకే శరీరాకృతిని లేదా బయటికి కనిపించే ఆరోగ్యాన్ని బట్టి పోషక స్థితిని అంచనా వేయడం సరైంది కాదు. విటమిన్ డి, ఐరన్, బి12 శరీరంలో కీలకమైన విధులను నిర్వహిస్తాయి. ఐరన్ రక్తంలో ఆక్సిజన్‌ను మోసుకెళ్లే హిమోగ్లోబిన్ తయారీలో సహాయపడుతుంది. విటమిన్ బి12 నరాల ఆరోగ్యం, ఎర్ర రక్త కణాల తయారీకి అవసరం. విటమిన్ డి ఎముకలు, కండరాల ఆరోగ్యంతోపాటు రోగనిరోధక వ్యవస్థ సాధారణ పనితీరులోనూ కీలకపాత్ర పోషిస్తుంది. వీటిలో ఏదైనా లోపించినా శరీరం కొంతకాలం దాన్ని భర్తీ చేసుకుంటూ ముందుకు సాగుతుంది. దీంతో లోపం ఉన్నప్పటికీ వెంటనే అనారోగ్యంగా అనిపించదు

**నగర జీవనశైలిలో ఎక్కువ..**

నగర జీవనశైలిలో ఈ సమస్య మరింత సాధారణంగా కనిపించే అవకాశం ఉంటుంది. ఎక్కువ సమయం ఇళ్లలో లేదా కార్యాలయాల్లో గడపడం వల్ల సూర్యరశ్మికి తగినంతగా గురికాకపోవడం విటమిన్ డి లోపానికి ఒక కారణం అవుతుంది. క్రమం తప్పకుండా వ్యాయామం చేసే వారిలో కూడా పగటి సమయంలో బయట గడిపే సమయం తక్కువగా ఉంటే ఈ లోపం ఏర్పడే అవకాశం ఉంటుంది. ఆహారం కూడా ఐరన్, బి12 స్థాయిలపై ప్రభావం చూపుతుంది. ముఖ్యంగా శాకాహార ఆహారం తీసుకునేవారు ఐరన్, బి12 లభించే వనరులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సి ఉంటుంది. శాకాహారం తీసుకునే ప్రతి ఒక్కరికీ లోపం వస్తుందని కాదు. అయితే ఆహారంలో తగిన పోషకాలు అందుతున్నాయా, శరీరం వాటిని సరిగ్గా గ్రహిస్తుందా అనే విషయాలను గమనించడం అవసరం. కొన్ని మందులను దీర్ఘకాలం ఉపయోగించడం వల్ల కూడా బి12 శోషణ తగ్గే అవకాశం ఉంటుంది. మెట్ఫార్మిన్ వంటి మందులు, కడుపులో ఆమ్లాన్ని తగ్గించే కొన్ని మందులను ఎక్కువకాలం ఉపయోగించే వారిలో బి12 స్థాయిలను వైద్యుల సూచన మేరకు పరిశీలించాల్సిన అవసరం ఉంటుంది.

**ఎలాంటి లక్షణాలు కనిపిస్తాయి..**

ఈ పోషకాల లోపాల లక్షణాలు ఒకదానితో ఒకటి పోలి ఉండటం వల్ల సమస్యను గుర్తించడం కొన్నిసార్లు కష్టంగా మారుతుంది. కారణం తెలియని అలసట, ఏకాగ్రత తగ్గడం, బ్రెయిన్ ఫాగ్, చిరాకు లేదా మూడ్‌లో మార్పులు, జుట్టు పలుచబడటం లేదా ఎక్కువగా రాలడం, వ్యాయామం సమయంలో శక్తి తగ్గడం, బలహీనత వంటి లక్షణాలు కనిపిస్తాయి. కొందరిలో విశ్రాంతి సమయంలో గుండె వేగంగా కొట్టుకోవడం కూడా కనిపిస్తుంది. ఐరన్ లోపం తీవ్రతరమైతే రక్తహీనతకు దారి తీస్తుంది. దీంతో అలసట, బలహీనత, ఊపిరి తీసుకోవడంలో ఇబ్బంది, చర్మం పాలిపోయినట్లు కనిపించడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. అదే సమయంలో బి12 లోపం ఎక్కువకాలం కొనసాగితే చేతులు, కాళ్లలో తిమ్మిరి లేదా సూదులు గుచ్చినట్లుగా అనిపించడం, సమతుల్యత సమస్యలు, ఇతర నరాల సంబంధిత లక్షణాలు కూడా కనిపించే అవకాశం ఉంటుంది.

**విటమిన్ డి లోపం ఉంటే..**

విటమిన్ డి లోపం మాత్రం ప్రారంభ దశలో ప్రత్యేకమైన లక్షణాలు లేకుండానే ఉంటుంది. అయితే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా సప్లిమెంట్లు తీసుకోవాల్సిన అవసరం లేదు. కారణం తెలియని లేదా చాలాకాలంగా కొనసాగుతున్న అలసట ఉన్నవారు, శాకాహారం తీసుకునే వారు, ఎక్కువ సమయం ఇంట్లోనే గడిపే వారు, 50 ఏళ్లు పైబడినవారు, మెట్ఫార్మిన్ లేదా యాసిడ్ తగ్గించే మందులను దీర్ఘకాలం ఉపయోగించేవారు, అలాగే పోషకాలు తక్కువగా ఉన్న ఆహారం తీసుకునేవారు పరీక్షల గురించి వైద్యుడిని సంప్రదించవచ్చు. పోషక లోపాలను గుర్తించేందుకు సాధారణ రక్తపరీక్షలు ఉపయోగపడతాయి. ముఖ్యంగా 25–హైడ్రాక్సీ విటమిన్ డి, సీరం విటమిన్ బి12, ఫెరిటిన్, కంప్లీట్ బ్లడ్ కౌంట్ (సీబీసీ) వంటి పరీక్షలను అవసరాన్ని బట్టి చేయించుకోవచ్చు. ఫెరిటిన్ శరీరంలోని ఐరన్ నిల్వలను అంచనా వేయడానికి ఉపయోగపడుతుంది. సీబీసీ ద్వారా రక్తహీనతతోపాటు రక్త కణాల్లో వచ్చే కొన్ని మార్పులను గుర్తించవచ్చు. అయితే పరీక్షల ఫలితాలను స్వయంగా అర్థం చేసుకుని చికిత్స ప్రారంభించకుండా వైద్యుల సలహా తీసుకోవడం మంచిది.

**వైద్య సలహా అవసరం..**

అలసట లేదా జుట్టు రాలడం కనిపించిందని వెంటనే అధిక మోతాదులో విటమిన్లు, ముఖ్యంగా ఐరన్ సప్లిమెంట్లు తీసుకోవడం సరైన విధానం కాదు. అవసరం లేకుండా లేదా అధిక మోతాదులో ఐరన్ తీసుకోవడం వల్ల ఇతర ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. ముందుగా లోపం ఉందా లేదా అనేది నిర్ధారించుకుని, దానికి కారణాన్ని గుర్తించి, ఆ తర్వాత ఆహార మార్పులు లేదా అవసరమైన సప్లిమెంట్లను వైద్యుల సూచన మేరకు తీసుకోవడం ఉత్తమం. బయటికి ఆరోగ్యంగా కనిపించడం, శరీరానికి అవసరమైన అన్ని పోషకాలు తగిన స్థాయిలో ఉండటం రెండూ ఒకటే విషయం కాదు. ముఖ్యంగా కారణం తెలియకుండా అలసట చాలాకాలం కొనసాగుతుంటే దాన్ని కేవలం ఒత్తిడి, నిద్రలేమి లేదా బిజీ జీవనశైలికి ఆపాదించకుండా అవకాశం ఉంటుంది.

PRGI No: TGBIL/25/A0946
విశాలజ్యోతి
సమగ్ర తెలుగు దినపత్రిక


# సొంత పార్టీపై కాంగ్రెస్ సీనియర్ నేత చిన్నారెడ్డి సంచలన ఆరోపణలు!



**వనపర్తి :** అన్నీ చూస్తూ భరిస్తున్నా.. లేదంటే మరో జీవన్ రెడ్డిలా, సోనియా చెప్పినా నాకు టికెట్ రాకుం డా అడ్డుకున్నారు:వనపర్తి నియోజకవర్గాన్ని సర్వనాశనం చేస్తు న్నారని.. అయినా సరే, అన్ని భరిస్తూ పార్టీలో కొనసాగు తున్నానంటూ కాంగ్రెస్ సీనియర్ నేత, తెలంగాణ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కొంతకా లంగా పార్టీలో తప్పులు జరుగుతున్నాయని.. తప్పు చేస్తున్నవారని పంపిస్తామే కానీ తాము పార్టీని వదిలిపెట్టేది లేదన్నారు. వనపర్తి జిల్లా గోపాల్‌పేట కాంగ్రెస్ పార్టీ ఆఫీసును ప్రారంభించిన ఆయన తాజా పరిణామాలపై స్పందిం చారు. తాను పార్టీలో జరుగుతున్నవన్నీ చూస్తూ భరిస్తున్నాను కాబట్టి ఇంకా కొనసాగుతున్నా ని. లేకపోతే మరో జీవన్‌రెడ్డిలా కాంగ్రెస్ పార్టీకి దూరమయ్యేవాడినేమో అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు.48 ఏళ్లుగా నిర్మించుకున్న కాంగ్రెస్ పార్టీని స్వార్థంతో కూలగొట్టి కలలను చెదరగొట్టారని.. అన్నింటికి కాలమే సమాధానం చెబుతుం దన్నారు చిన్నారెడ్డి. గత ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్ ఇవ్వమని సోనియాగాంధీ చెప్పినా.. కొంతమంది డబ్బులకు ఆశపడి తనకు అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను వనపర్తి అభివృద్ధి కోసం నిజాయితీగా పనిచేశానని.. తాను ఎక్కడా, ఎలాంటి అక్రమాలు, అవినీతికి పాల్పడలేద న్నారు. పదేళ్ల పాటూ బీఎఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలోనూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్ని కాపాడుకుంటూ వచ్చానన్నారు. గోపాల్‌పేట మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవానికి నేతల్ని ఆహ్వానించినా రాకపోవడం బాధగా ఉందన్నారు. తాను ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదని.. పార్టీ కోసం పనిచేయాలని, ఎలాంటి పనులు కావాలన్నా చేయడానికి కేబినెట్ స్థాయిలో తానున్నానని పార్టీ నేతలు, కార్యకర్తలకు సూచించారు.


సొంత పార్టీలో నాయకులు నియోజకవర్గంలో తాను చేపట్టిన అభివృద్ధి పనుల్ని అడ్డుకుంటున్నారని చిన్నారెడ్డి ఆరోపించారు. తాను అభివృద్ధి పనులు చేపడితే కాంట్రాక్టుల విషయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నా రు. ముఖ్యమంత్రి రేవంతమండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభో స్టల్స్ నిర్మాణానికి టెండర్లు పిలిచినా ఆ పనులు జరగడం లేదని ఆరోపిం చారు. ఈ పనుల గురించి మంత్రి, అధికారుల దగ్గరకు వెళ్లి అడిగానన్నారు. సొంత పార్టీలో వాళ్లే ఈ పనులు అడ్డుకున్నారని తనకు తెలిసిందన్నారు. గోపాల్‌పేట మండలంలో వ్యవసాయ మార్కెట్‌ను తీసుకెళ్లి ఎక్కడో అడవిలో నిర్మించారని చిన్నారెడ్డి ఆరోపించారు. మొత్తం మీద చిన్నారెడ్డి చేసిన వ్యాఖ్యలు తెల ంగాణ కాంగ్రెస్ పార్టీలో చర్చనీయాంశంగా మారాయి.

# సాగు నీటి కష్టాలు.. ఎస్ఐ కాళ్లపై పడ్డ రైతన్న



**ఖమ్మం జిల్లా:** కాంగ్రెస్ సర్కార్ హయాంలో రైతుల సాగునీటి కష్టాలు ఎలా ఉన్నాయో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఓ వైపు ఆలస్యంగా కురిసిన వర్షాలు.. మరోవైపు చాలీ చాలని సాగునీటితో రైతన్న పడుతున్న ఇబ్బందులు ఎలా ఉన్నాయో తెలిపే వీడియో ఇది. రైతులు యూరియా కోసం, సాగు నీటి కోసం అధికారుల కాళ్లు పట్టుకునే పరిస్థితులు ఏర్పడ్డాయి. తాజాగా ఓ రైతు నీళ్ల కోసం ఎస్సై కాళ్లు పట్టుకున్నారు.ఖమ్మం జిల్లా వైరా రిజర్వాయర్ నుంచి సాగునీరు విడుదల చేయాలని ఐబీ కార్యాలయం ముందు రైతులు నిరసన బాట పట్టారు. రిజర్వాయర్‌లో 17 అడుగుల నీరు ఉన్నప్పటికీ ఈ సర్కార్ సాగు నీరు విడుదల చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆందోళనలో పాల్గొన్న రైతులను పోలీసులు అడ్డుకోవడానికి ప్రయత్నించారు. ఈ క్రమంలో ఓ అన్నదాత తమ నిరసనను అడ్డుకోవడానికి వచ్చిన ఎస్సై కాళ్లపై పడి నీటిని విడుదల చేయించాలని వేడుకున్నారు.రాష్ట్రంలో రైతన్నల పరిస్థితి ఎలా ఉందో చెప్పే ఈ దృశ్యం రైతుల పట్ల రేవంత్ సర్కార్ నిర్లక్ష్యవైఖరి కండ్లకు కట్టినట్టు చూపిస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

# ఆక్రమణలు, ప్రకృతి వైపరీత్యాలకు ఆనవాళ్లుగా సిర్పూర్ కోట



**ఆసిఫాబాద్ జిల్లా:** వందల ఏళ్ల చరిత్రకు సాక్ష్యంగా నిలుస్తున్న కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని సిర్పూర్ కోట (ఖిల్లా) నిర్లక్ష్యపు నీడ నుంచి బయటపడి కొత్త రూపును సంతరించుకోనుంది! ఓ వైపు ఆక్రమణలకు గురై, మరోవైపు ప్రకృతి వైపరీత్యాలతో దెబ్బతింటూ కనుమరుగయ్యే దశకు చేరుకున్న ఈ చారిత్రక ఆనవాళ్లను పరిరక్షించేందుకు అధికారులు, పరిశోధక బృందాలు ముందుకు వచ్చాయి. గోండు రాజుల విశిష్ట సంస్కృతిని, వారి పరిపాలనా వైభవాన్ని భావి తరాలకు తెలియజేసే లక్ష్యంతో ఒక ప్రత్యేక డాక్యుమెంటరీని రూపొందించే ప్రక్రియకు శ్రీకారం చుట్టాయి.క్షేత్రస్థాయిలో కోట పరిశీలన : గోండు రాజుల వారసత్వాన్ని, వారి నిర్మాణాలలోని చారిత్రక సంపదను కాపాడాలంటూ అధికారులకు ఎంతో మంది విజ్ఞప్తి చేశారు. వాటికి స్పందిస్తూ ఇటీవల ఉట్నూర్ సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటీడీఏ), ఉస్మానియా యూనివర్సిటీ, సరోవర్ కల్చరల్ వాలంటరీ ఆర్గనైజేషన్ ప్రతినిధులతో కూడిన బృందం ఈ నెల మొదటి వారంలో సిర్పూర్ కోటను క్షేత్రస్థాయిలో పరిశీలించింది. గోండు రాజుల ప్రాచీన కోటలు, నిర్మాణాలు, వారి జీవనశైలి, సాంస్కృతిక వారసత్వాన్ని కవర్ చేస్తూ సమగ్రమైన డాక్యుమెంటరీని రూపొందించనున్నట్లు ఈ బృందం సభ్యులు ప్రకటించారు.అంతేకాకుండా ఈ ప్రాంతానికి సంబంధించిన చారిత్రక ప్రాముఖ్యతను చాటిచెప్పడానికి, పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వానికి నివేదికలు, ప్రతిపాదనలు అందిస్తామని వారు స్పష్టం చేశారు.గోండు రాజు భీమ్ బల్లాల్ సింగ్ హయాంలో : కుమురం భీం జిల్లాలోని సిర్పూర్ ప్రాంతానికి శతాబ్దాల నాటి ఘనమైన చరిత్ర ఉంది. గతంలో ఈ ప్రాంతాన్ని సూర్యపురం అని పిలిచేవారు. క్రీ.శ. 870 ప్రాంతంలో గోండు రాజు భీం బల్లాల్ సింగ్ సిర్పూర్‌ను రాజధానిగా చేసుకుని పాలించారని, ఆయన హయాంలోనే ఈ కోట రూపుదిద్దుకుందని చారిత్రక ఆధారాలు చెబుతున్నాయి.

# పేరు మార్చినంత సులువుగా హాస్పిటల్ కట్టిన చరిత్రను మార్చలేవు

**హైదరాబాద్ :** ఆలోచన, ఆచరణ కేసీఆర్‌ది అయితే.. ప్రచారం కాంగ్రెస్‌ది అన్నట్లు ఉందని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలకు రేవంత్ రెడ్డి నియామక పత్రాలు ఇచ్చినట్టే.. కేసీఆర్ ప్రారంభించిన టిమ్స్ హాస్పిటల్స్ ప్రారంభోత్సవాల పేరుతో కాంగ్రెస్ ప్రచారం చేసుకుంటోందని విమర్శించారు. సనత్‌నగర్‌లోని టిమ్స్ హాస్పిటల్ ప్రారంభోత్సవంపై ఆయన స్పందించారు. డేట్లు, డెడ్‌లైన్లు మార్చుకుంటూ పోయి, చివరకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభిస్తున్న దవాఖానలో కూడా పూర్తిస్థాయి వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురాకపోవడం శోచనీయమన్నారు. వెయ్యి కోట్ల రూపాయలతో నిర్మించిన హాస్పిటల్‌ను కేవలం ఓపీ సేవలకే పరిమితం చేయడం సిగ్గుచేటన్నారు.సీఎం రేవంత్ రెడ్డి పేరు మార్చినంత సులువుగా హాస్పిటల్ కట్టిన చరిత్ర మార్చలేవన్నారు. హైదరాబాద్‌కు మూడు వైపులా మూడు టిమ్స్ హాస్పిటల్స్ (అల్వాల్, సనత్‌నగర్, ఎల్బీనగర్) ఏర్పాటు చేసి, పేదలకు ఉచితంగా కార్పొరేట్ స్థాయి సూపర్ స్పెషాలిటీ వైద్యం అందించాలన్నది కేసీఆర్ ఆలోచన. కరోనా తర్వాత భవిష్యత్ అవసరాలను దృష్టిలో





పెట్టుకుని, వందేళ్ల ముందు చూపుతో కేసీఆర్ రూపకల్పన చేశారన్నారు. 2022 ఏప్రిల్ 26న ఒకేరోజు మూడు ప్రభుత్వ మల్టీ స్పెషాలిటీ దవాకానలకు శంకుస్థాపన చేసి చరిత్ర సృష్టించారు. ప్రణాళిక కేసీఆర్‌ది.. శంకుస్థాపన కేసీఆర్‌ది.. నిధులు విడుదల చేసింది కేసీఆర్ ప్రభుత్వమేనని గుర్తు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందిఒక్కో ఆసుపత్రి వెయ్యి పడకల సామర్థ్యంతో తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ పేరుతో నిర్మించే మూడింటి నిర్మాణానికి రూ.2,679 కోట్లు మంజూరు చేసిందని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో శరవేగంగా సాగిన పనులు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత నత్తనడకన సాగాయి. సకాలంలో పూర్తి చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. మూడున్నరేళ్ల సుదీర్ఘ కాలంలో పూర్తిస్థాయి సదుపాయాలు కల్పించకుండా, కేవలం ప్రచారం కోసం నేడు ౨×మీా సనత్‌నగర్‌ను ప్రారంభిస్తున్నారు. కనీసం హాస్పిటల్‌కు నీటి సరఫరా కూడా కల్పించలేదు అంటే పేదల వైద్యం పట్ల వీరికి ఉన్న శ్రద్ధ ఏమిటో అర్థం అవుతుంది.సేవలు అందించాలి కేసీఆర్ పూర్తి ఉచితంగా ఉచితంగా వైద్య సేవలు అందించాలికేసీఆర్ పూర్తి ఉచితంగా వైద్య సేవలు అందించాలని ఆలోచిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం పేదల నుంచి ఫీజులు వసూలు చేయాలని నిర్ణయించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కండ్లు తెరవండి. కేసీఆర్ ఎంతో ముందుచూపుతో మొదలు పెట్టిన టిమ్స్, వరంగల్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణాలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. పేదల నుంచి ఎలాంటి రుసుము వసూలు చేయకుండా పూర్తి ఉచితంగా వైద్య సేవలు అందించాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు.

# వరదొచ్చినా నీళ్లు నిల్వ చేసుకోలేని దుస్థితి



**మహబూబ్‌నగర్ జిల్లా:** ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు సకాలంలో కురవకపోవడంతో ఈ ఏడాది రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అడపాదడపా వర్షాలు పడుతున్నా జలాశయాలు, చెరువులు పూర్తిస్థాయిలో నిండడం లేదు. మరోవైపు ఎగువ ప్రాంతాల నుంచి కృష్ణానదికి ఆలస్యంగానైనా భారీగా వరద చేరుతోంది. అయితే ఆ వరదను ఒడిసిపట్టుకుని సాగు, తాగునీటి అవసరాలకు వినియోగించుకునేంత గా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో నిల్వ సామర్థ్యం లేకపోవడం రైతులకు శాపంగా మారింది.వరద నీరు వస్తుందని సంబరపడేలోపే నిల్వ చేసుకునే అవకాశం లేక అది దిగువకు వెళ్లిపోతోంది. ప్రాజెక్టులకు నీటి కేటాయింపులు ఉన్నప్పటికీ, అందుకు అనుగుణంగా జలాశయాలు, ఎత్తిపోతల పథకాలను పూర్తిస్థా యిలో అందుబాటులోకి తీసుకురాకపోవడంతో ప్రతి ఏటా ఇదే పరిస్థితి పునరావృతమవుతోంది.190 టీఎంసీల వరద – 175.5 టీఎంసీలు దిగువకే : వర్షాభావ పరిస్థితుల్లో రైతులు సాగునీటి కోసం ఎదురుచూస్తున్న సమయంలో నారాయణపూర్ డ్యామ్ నుంచి దిగువకు నీటిని విడుదల చేశారు. దీంతో కేవలం 18 రోజుల వ్యవధిలో జూరాల ప్రాజెక్టుకు దాదాపు 190 టీఎంసీల వరద నీరు చేరింది. అయితే ఇందులో ఏకంగా 175.5 టీఎంసీలు దిగువకు విడుదల చేయాల్సి వచ్చింది. మిగిలిన 14.5 టీఎంసీలలో 11.5 టీఎంసీలను నెట్టెంపాడు, భీమా–1, భీమా–2, కోయిలసాగర్ ప్రాజెక్టులు, వివిధ ఎత్తిపోతల పథకాలకు వినియోగించారు. మరో 3 టీఎంసీల నీరు మాత్రమే జూరాల ప్రాజెక్టులో నిల్వ ఉంది. భారీగా వరద వచ్చినా దాన్ని నిల్వ చేసుకునే పరిస్థితి లేకపోవడం ఉమ్మడి జిల్లా సాగునీటి పరిస్థితిని స్పష్టంగా తెలియజేస్తోంది. జలాశయాలు అందుబాటులోకి వస్తేనే భరోసా : ఎల్‌నినో వంటి ప్రతికూల వాతావరణ పరిస్థితు లు ఎదురైనప్పుడు ముందుగానే నీటిని నిల్వ చేసుకునే జలాశయాలు ఉంటేనే రైతులకు కొంత భరోసా ఉంటుంది. నెట్టెంపాడు కింద గుడ్డెందొడ్డి జలాశయం నిల్వ సామర్థ్యాన్ని 1.20 టీఎంసీల నుంచి 15 టీఎంసీలకు పెంచే ప్రతిపాదన ఉంది. తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకం కింద మల్లమ్మకుంట నిర్మాణానికి భూసేకరణ చర్యలు కొనసాగుతున్నాయి. పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకం కింద నార్లాపూర్, ఏదుల, వట్టెం, కర్వెన, ఉదండాపూర్ రిజర్వాయర్లు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే సుమారు 58.4 టీఎంసీల నీటిని నిల్వ చేసుకునే అవకాశం ఉంటుంది. ఎక్కడికక్కడ రిజర్వాయర్లు, జలాశయాలు అందుబాటులోకి వస్తేనే భవిష్యత్తు లో సాగునీటి అవసరాలను తీర్చేందుకు అవకాశం ఉంటుంది.ఐదు నెలలు వరద ఉంటేనే సాగునీరు : ఉమ్మడి జిల్లాలో సమృద్ధిగా వర్షాలు కురిసి, కృష్ణానదిలో సుమారు ఐదు నెలలపాటు నిరంతర ప్రవాహం కొనసాగితేనే ఆయకట్టుకు సాగునీరు అందించే పరిస్థితి ఉంది. మిగిలిన కాలంలో నీటి లభ్యత తగ్గిపోవడంతో రైతులు సాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు.కేటాయింపులు ఉన్నా వినియోగం అంతంతే : వివిధ ప్రాజెక్టులకు ప్రభుత్వం నీటి కేటాయింపులు చేసినప్పటికీ వాటిని పూర్తిస్థాయిలో వినియోగించుకోలేని పరిస్థితి నెలకొంది. జూరాలకు 17 టీఎంసీలు, నెట్టెంపాడుకు 21 టీఎంసీలు, భీమా–1, భీమా–2కు కలిపి 20 టీఎంసీలు, కోయిలసాగర్‌కు 3.9 టీఎంసీలు, కేఎల్ఐకి 40 టీఎంసీలు, ఆర్డీఎస్ కింద 15.9 టీఎంసీల కేటాయింపులు ఉన్నాయి.

# తెలంగాణ మీద పూర్తిగా ఆశలు వదులుకున్న కేంద్ర బీజేపీ..



**హైదరాబాద్ :** తెలంగాణ బీజేపీకి బిగ్ షాక్ తగిలింది. వచ్చే ఎన్నికల్లో అధికారం మాదేనని ఎంత దీమాతో ప్రచారం చేసుకుంటున్న రాష్ట్ర నాయత్వం ఆశలపై ఆ పార్టీ అధిష్ఠానం నీళ్లు చల్లినట్లుయిం ది. సోమవారం భారతీయ జనతా పార్టీ కొత్త టీమ్‌ను ప్రకటించింది. అనేక మంది ముఖ్య నేతలకు. పార్టీలో కీలక బాధ్యతలు అప్పగించా రు. అయితే జాతీయ స్థాయిలోగ తెలంగాణ ప్రాధాన్యత తగ్గిపోయింది. ముగ్గురు కీలక నేతల జాతీయ పదవులకు ఎండ్ కార్డ్ పలికారు.గతంలో తెలంగాణకు దక్కిన మూడు కీలక జాతీయ పదవులను బీజేపీ హై కమాండ్ తొలగించింది. గతంలో తెలంగాణ నుంచి జాతీయ ప్రధాన కార్యదర్శిగా బండి సంజయ్, జాతీయ ఉపాధ్యక్షురాలిగా డీకే అరుణ, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడిగా కే. లక్ష్మణ్ వ్యవహరించారు. ఇప్పుడు కొత్తగా ప్రకటించిన జాతీయ కార్యవర్గంలో తెలంగాణకు ఒక్క పదవి కూడా దక్కకపోవడం చర్చనీయాంశంగా మారింది. తెలంగాణలో బీజేపీకి భష్యత్ లేదనే ఉద్దేశంతోనే ఇక్కడి నాయకత్వాన్ని పక్కన పెట్టిందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# లక్షలాది కుటుంబాలకు అండగా కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్




**వేల్పూర్ :** తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా, గత బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలు, మహిళలు, రైతులు, వృద్ధుల కోసం అమలు చేసిన సంక్షేమ పథకాలను కూడా నిర్వీర్యం చేస్తోందని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం కల్యాణ లక్ష్మి పథకం రద్దు చేయడానికి చేస్తున్న కుట్రలను నిరసిస్తూ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ప్రజల డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మహిళలతో కలిసి వీ=ాకి అందజేశారు.ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ.. పేదింటి ఆడబిడ్డల వివాహ భారం తగ్గించేందుకు కేసీఆర్ ప్రభుత్వం ప్రారంభించిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు తెలంగాణలో లక్షలాది కుటుంబాలకు అండగా నిలిచాయని తెలిపారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు గత పదేళ్లుగా విజయవంతంగా అమలవుతున్నప్పటికీ, ప్రస్తుతం ప్రభుత్వం వారి అనుకూలమైన వ్యక్తితో కోర్టులో కేసు వేయించి ఈ పథకాన్ని రద్దు చేయాలన్న కుట్రలు చేస్తుంది. కోర్టు కేసుల పేరుతో కాలయాపన చేయకుండా ఈ పథకాలను కొనసాగిస్తామని ప్రభుత్వం కోర్టులో స్పష్టమైన అఫిడవిట్ ఎందుకు దాఖలు చేయడం లేదు..? అని ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ప్రశ్నించారు.వచ్చే విచారణలో ప్రభుత్వం తన వైఖరిని స్పష్టంగా వెల్లడించి, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ఎలాంటి ఆటంకం లేకుండా కొనసాగిస్తామని ప్రకటించాలని ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. కల్యాణలక్ష్మి పథకం తొలుత ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు రూ.50,000 సహాయంతో ప్రారంభమై, అనంతరం బీసీలతో పాటు అన్ని వర్గాల పేదలకు విస్తరించిందని వేముల గుర్తుచేశారు. ఆర్థిక సహాయాన్ని దశలవారీగా పెంచుతూ చివరకు రూ.1,00,116కు చేర్చిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనన్నారు.

# ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధులుగా అధికారులు పని చేయాలి'

**చుంచుపల్లి, ఆగస్టు 17 :** ప్రజల సమస్యలను తెలుసుకుని సత్వర పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వారి అవసరాలను గుర్తించి సేవలు అందించాలని ఎమ్మెల్యే కోననేని సాంబశివరావు అధికారులకు సూచించారు. సోమవారం చుంచుపల్లి మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై ఎంపీడీవో సుభాషిణితో కలిసి ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజావాణి కార్యక్రమానికి అందరూ అధికారులు తప్పకుండా హాజరు కావాలన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా అధికారులు పని చేయాలని, అందిన వినతులను సంబంధిత శాఖలకు వెంటనే పంపించి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి మొత్తం 22 ఫిర్యాదులు అందినట్లు ఎంపీడీవో తెలిపారు. గృహజ్యోతి, ఆసరా పింఛన్లు, ఒంటరి మహిళల పింఛన్లు, ఇందిరమ్మ ఇళ్లు, డ్రైనేజీ కాలువలు తదితర సమస్యలకు సంబంధించిన వినతులు అందినట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాసీల్దార్ నాగరాజు, ఎంపీఓ సంధ్య పాల్గొన్నారు.

"VISHALA JYOOTHI" vide PRGI Registration No. "TGBIL/25/A0946" Printed by Published by DEVENDAR KUNTA on behalf of DEVENDAR KUNTA, printed atHAMARA WARANGAL PRINTERS AND GRAPHICS, H.NO: 25-8-182,BABUJI NAGAR, KAZIPET, WARANGAL, TELANGANA - 506003. and published at H.NO. 4-123/1,KUNTA WADA,RAIPARTHY, WARANGAL, TELANGANA - 506314. Editor DEVENDAR KUNTA, Cell : 9440711117.